# ప్రామాణికమైన యాత్ర :

# ప్రేమ మార్గంలో ముందడుగు

ప్రియమైన మిత్రులరా,

ఆధ్యాత్మిక సాధకులందరికీ ఒక్కటే లక్ష్యం సమానంగా ఉంటుంది, దానినే ఆత్మ-పరివర్తన అంటాం. గురువుపై ఆధారపడాలని అనేక ఆధ్యాత్మిక మార్గాలు బోధిస్తూంటాయి, కాని మనం ఇంకా మరొకరిపై ఆధారపడి ఉన్నంతవరకూ పరివర్తన అనేది సాధ్యపడదు. వ్యక్తిగతంగా తన బాధ్యతను తాను స్వీకరించి “చేతల్లో పెట్టవలసినది నేను” అని తెలుసుకోగలిగికున్నప్పుడు మాత్రమే పరివర్తన అనేది సాధ్యపడుతుంది. చివరికి భగవంతునిపై ఆధారపడాలనుకోవడం కూడా బాధ్యత నుండి తప్పించుకునే ప్రయత్నమే అవుతుంది.

నా ఆధ్యాత్మిక వికాసానికి లేక నా పరివర్తనకు గురువును గాని మరెవరినైనా బాధ్యులుగా భావించినంత వరకూ ఆ పరివర్తన అనేది జరగదు. దీనికి కారణం చాలా సరళమైనది – భగవంతుడు గాని గురువు గాని వాళ్ళు చెయ్యవలసినవన్నీ చేయడం ఇప్పటికే అయిపోయింది. నా హృదయంలో బీజరూపంగా అందించినవాటినన్నిటినీ గుర్తించి, గ్రహించి, అవి మొలకెత్తి, వర్ధిల్లేలా చూడవలసిన బాధ్యత సాధకుడిగా ఇప్పుడు నాది. ఒక రకంగా మన కర్మ ద్వారా మన విధిని మనం నిర్మించుకున్న మాట వాస్తవమే అయినప్పటికీ కూడా, విధి మీద ఆధారపడటం ఇంకా వ్యర్థమే అవుతుంది.

మనం పరివర్తన చెందాలన్న తీవ్ర తపన వల్ల, మనకు ముఖ్యంగా భారతీయ సాంప్రదాయంలో కర్మ, జ్ఞాన, భక్తి మార్గాలతో కూడిన ఆధ్యాత్మిక మార్గాన్ని మనం కనుగొంటాం. హార్ట్‌ఫుల్నెస్ మార్గం నిజంగా ఈ మూడు మార్గాల చక్కని కలయిక. అటువంటి చక్కని మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు కూడా కొన్ని ప్రమాదాలున్నట్లుగా గమనిస్తాం, ఎందుకంటే మనం జ్ఞాన మార్గానికి, కర్మ మార్గానికి అతిగా ప్రాముఖ్యతనిచ్చి ఎక్కువగా అంటిపెట్టుకొని ఉండటం వల్ల. ఇవి అతిగా తయారైనప్పుడు, ఈ మార్గంలోని సూక్ష్మత్వానికి అడ్డొస్తాయి,విరుద్ధంగా పని చేస్తాయి.

బ్రాహ్మణులు ఆధ్యాత్మిక శిఖరాల నుండి పతనమై బ్రహ్మరాక్షసులైనట్లు, యోగులు ఎదిగిన ఎత్తుల నుండి పతనమై యోగ-భ్రష్ఠులైనట్లు, మీరు విని ఉంటారు. అనేక కారణాల వల్ల వాళ్ళ యోగ యాత్ర అసంపూర్ణంగా మిగిలిపోతుంది. జ్ఞానయోగులు, కర్మయోగులు పడిపోవడం విన్నాము, ఎప్పుడైనా భక్తుడు పడిపోవడం విన్నారా? భక్తి-భ్రష్ఠుడు అనే పదమే ఉనికిలో లేదు; ఎందుకంటే భక్తుడెప్పుడూ భగవంతుని రక్షణలో ఉంటాడు గనుక. శరణాగతులైనవారందరినీ భగవంతుడెప్పుడూ, నిజమైన రీతిలో శరణాగతిని సాధించినవారందరినీ ఎంతో వాత్సల్యంతో రక్షిస్తాడు. సమస్యలు ప్రారంభమయ్యేది మన కర్మలకు మనం కర్తలం అని అనుకున్నప్పుడే. భక్తుడెప్పుడూ ఆధ్యాత్మికంగా పతనమవలేదు; అసలు అలా జరిగే అవకాశమే లేదు. ఒకవేళ జరిగింది అంటే, నిజమైన భక్తి లేక శరణాగతి లోపించిందని అర్థం.



శరణాగతులైనవారందరినీ భగవంతుడెప్పుడూ, నిజమైన రీతిలో శరణాగతిని సాధించినవారందరినీ ఎంతో వాత్సల్యంతో రక్షిస్తాడు. సమస్యలు ప్రారంభమయ్యేది మన కర్మలకు మనం కర్తలం అని అనుకున్నప్పుడే. భక్తుడెప్పుడూ ఆధ్యాత్మికంగా పతనమవలేదు; అసలు అలా జరిగే అవకాశమే లేదు.

నేను మొట్టమొదటిసారి సహజమార్గంలో ప్రవేశించినప్పుడు, సోదరి ద్రౌపదిగారు, "ఆప్ క్యోం ధ్యాన్ కర్నా చాహతే హై ?" అంటే అర్థం -మీరు ధ్యానం ఎందుకు చేయాలనుకుంటున్నారు, అని ఒక మౌలికమైన ప్రశ్న వేయడం జరిగింది.

"నేను భగవంతుడిని అన్వేషిస్తున్నాను" అని సమధానం ఇచ్చాను.

అప్పట్లో నాలో ఉన్న నమ్మకాలను గురించి ఇప్పుడు ఆలో అన్నీ, చాలా భిన్నంగా అర్థమవుతున్నాయి అన్నీ. అప్పట్లో ఎంత పొరపాటుగా ఆలోచించేవాడినో అర్థమవుతోంది. మనలో చాలామంది దేవాన్వేషణలో ఉన్నామని చెప్పినప్పుడు ఆ మాటలు నా చెవులకిప్పుడు చాలా కంటికి కనిపించని చాలా చిన్న వస్తువులు మన దృష్టిని తప్పించుకోవచ్చు, కాని అంతటా వ్యాపించి ఉన్న అస్తిత్వ మన దృష్టి ఎలా తప్పించుకోగలుగుతుంది? చేప తన జీవితం అంతా

అసలు మొట్ట మొదటగా, మనం ఆయన వద్ద నుండి ఎలా
విడిపోయాం? ఆ కోల్పోయిన సంపర్కాన్ని పునరుద్ధరించాలంటే,
మనం విడిపోవడానికి కారణభూతమైన వాటిని గుర్తించి
తొలగించుకోవలసి ఉంది, అప్పుడే మన యాత్రకు ప్రామాణికత
ఏర్పడటం ప్రారంభమవుతుంది.



సముద్రంలోనే గడిపినప్పటికీ, ఎలాగైతే సముద్రాన్ని గురించిన అవగాహన ఉండదో మనం కూడా అంతటా వ్యాపించి ఉన్న అస్తిత్వాన్ని చూడలేకపోతున్నాం. దీనికి ప్రత్యామ్నాయంగా మనం భగవంతుని అంతులేని పరిమాణంగా భావిస్తూ గందరగోళంలో పడిపోతాం, ఎందుకంటే, మనం ఆ అస్తిత్వాన్ని చూడక, ఈ ఉనికి యొక్క చిట్ట చివరి హద్దులేమిటో ఊహకు అందక. చివరికి సూక్ష్మాతి సూక్ష్మ స్థాయిల్లో కూడా దివ్యత్వం అదృశ్యంగానే ఉంటుంది.

సూక్ష్మమైనదాన్ని, అతిపెద్ద వస్తువు కంటే పెద్దదైన అస్తిత్వాన్ని ఎలా కనుగొనడం? ఇది గాక మరొక సమస్య ఉంది – స్థూలంగా ఉన్నది సూక్ష్మంగా ఉన్నదాన్ని ఎప్పటికీ గ్రహించలేదు.

అందుచేత, పూజ్యభావంతోనూ, ఆశ్చర్యంతోనూ కూడిన శరణాగతి ఒక్కటే మార్గం:

वो दिल कहां से लाऊं, जो तुझे पहचाने!

ఓదిల్ కహాఁ సే లావూఁ, జో తుఝే పహచానే!

నిన్ను గుర్తించగలిగే హృదయాన్ని ఎలా తయారు చేయడం?

వీటన్నిటికీ అతీతంగా విప్పాల్సిన ఒక మౌలికమైన పొడుపుకథ ఒకటుంది: ఇప్పుడు మనం ఆయనను వెదకాల్సిన అవసరం వస్తోందంటే, అసలు మొట్ట మొదటగా, మనం ఆయన వద్ద నుండి ఎలా విడిపోయాం? ఆ కోల్పోయిన సంపర్కాన్ని పునరుద్ధరించాలంటే, మనం విడిపోవడానికి కారణభూతమైన వాటిని గుర్తించి తొలగించుకోవలసి ఉంది, అప్పుడే మన యాత్రకు ప్రామాణికత ఏర్పడటం ప్రారంభమవుతుంది.

మీరు సముద్రతీరంలో ఉన్నారనుకోండి; అక్కడ సముద్రంలో నుండి ఎగిసే కెరటాలను, మరల సముద్రంలోకి కలిసే అలలను చూస్తూ ఆస్వాదిస్తున్నారనుకోండి. కాని మీకు సముద్రలోలోతుల్లో ఉండే నీళ్ళు కనిపించడం లేదు. ఎందుకంటే మీకు కేవలం ఉపరితలంలో ఉండే అలలే కనిపిస్తున్నాయి. అలలు కూడా "సముద్రం ఎక్కడుంది?" అని ప్రశ్నిస్తున్నట్లుగా అనిపిస్తుంది.

అది కూడా సముద్రం కోసం తపిస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఆ ఉపరితలంలో ఉండే అలలు గనుక కాస్త మెల్ల-మెల్లగా ఉధృతం తగ్గించుకొని ఆగిపోయినట్లయితే, సముద్రంలో విలీనమైపోతేనే స్పష్టత వస్తుంది.

అలలు తమ మూలం సముద్రమని మరచిపోయాయి – అందులో నుండే పుట్టి అందులోనే కలిసిపోతాయని మరచిపోయాయి. అలలు, సముద్రమూ ఒకటవ్వాలంటే అలలు వాటి ఉధృతాన్ని తగ్గించుకుని, నిశ్చలంగా తయారవడమే కీలకం. పూర్తిగా ఆగిపోవడమూ అంటే అది మృత్యువే. కాబట్టి, మనం మృత్యువుకు సంబంధించిన 'నేను' ఉన్నప్పుడు హరి లేడు; లక్షణాలైనటువంటి జీవన్మృతి స్థితిని కనీసం అనుకరించి, మనలోకి దించుకోగలిగితే మనలో అంగీకరించగలిగే లక్షణం తనంతతానుగా, అప్రయత్నంగా మన హృదయంలో ఉద్భవిస్తుంది. ఇప్పుడు, ఆ మూల మహాసముద్రంతో విలీనమయ్యే శుభప్రదమైన క్షణం మొదలవుతుంది; ఆ స్థితి మూల సమాధి స్థితిని పోలి ఉంటుంది. భౌతికంగా జరిగే మృత్యువు వల్ల సమస్య పరిష్కారం అవదు. వాస్తవానికి సూక్ష్మశరీరాల్లో కప్పబడి ఉన్న మూలాన మన జనన-మరణ చక్రం అంతులేకుండా కొనసాగుతూ ఉంటుంది.

తనను తాను ప్రియతముని ప్రేమలో ముంచేసుకుని, నిశ్చలంగా తయారయ్యేటువంటి కళే భక్తి. అది మనకు అతీతంగా మనం ఎదిగినప్పుడు మాత్రమే పరిష్కారం కనిపిస్తుంది.

जब मैं था तब हरि नहीं, अब हरि है मैं नाही ।
सब अँधियारा मिट गया, दीपक देखा माही ।।

జబ్ మై థా తబ్ హరి నహీ, అబ్ హరి హై మై నాహి,
సబ్ అంధియారా మిట్ గయా, దీపక్ దేఖా మాహి.

'నేను' ఉన్నప్పుడు హరి లేడు; ఇప్పుడు హరి ఉన్నాడు, 'నేను' లేను
నేను ఆజ్యోతిని (ఆ ప్రకాశాన్ని) అంతరంగంలో చూసినప్పుడు, అంధకారం (భ్రమలూ) అంతా తొలగిపోయింది.



మనం మృత్యువుకు సంబంధించిన లక్షణాలైనటువంటి జీవన్మృతి స్థితిని కనీసం అనుకరించి, మనలోకి దించుకోగలిగితే మనలో అంగీకరించగలిగే లక్షణం తనంతతానుగా, అప్రయత్నంగా మన హృదయంలో ఉద్భవిస్తుంది. ఇప్పుడు, ఆ మూల మహాసముద్రంతో విలీనమయ్యే శుభప్రదమైన క్షణం మొదలవుతుంది; ఆ స్థితి మూల సమాధి స్థితిని పోలి ఉంటుంది.

‘అహం-కారం’ అనే భ్రాంతి భగవంతుని దర్శనం గాకుండా ఆపుతోంది. హృదయంలో ఆయన ఉన్నప్పుడు కేవలం వెలుగే ఉంటుంది; అంధకారం అనే మన ఉనికి ఉండదక్కడ.

ఎరుకకు చిట్టచివరి సరిహద్దు సంపూర్ణ దివ్యీకరణ. చైతన్యం అనే మహాసముద్రంలోనే ఎరుకలోని ఎత్తులూ, లోతులూ కనిపిస్తాయి. ఈ మాత్రం మనం అర్థం చేసుకుంటే, బాబూజీ వేసిన తీక్ష్ణమైన “ఈ చైతన్యానికి ఆధారం ఏమిటి?” అన్న ప్రశ్నకు అర్థం ఏమిటో తెలుస్తుంది. మనం ప్రేమను, ఉదాత్తతను నిరాకరించినప్పుడే మన అస్తిత్వంలోని ఎత్తులు, లోతులు మన దృష్టిలోకి రావు. అందుకే మనకు ఎరుక యొక్క ఆ సన్నని పొర మాత్రమే మిగులుతుంది.

అంతరంగంలో ఉన్న దిక్సూచిని పోగొట్టుకున్నవాడి కంటే, లేక దివ్యత్వానికి విరుద్ధంగా ఉండే దిశను చూపించే దిక్సూచి గలవాడి కంటే తుచ్ఛుడు (దిక్కుమాలిన, ఒంటరి, అప్రయోజకుడు) మరొకడుండడు. ప్రియతముని పట్ల ప్రగాఢమైన ప్రేమ, భక్తి ఎగిసిపడుతూండే ఉద్వేగాల అలలు,


భక్తి ఎగిసిపడుతూండే ఉద్వేగాల అలలు, ఉనికి-యోగ్యత కు (బీయింగ్ అండ్ బికమింగ్, అంగ్లంలో) సంబంధించిన అలలు ఒక్కటైపోయి ఒక్క దివ్యత్వంగా మారిపోవడం జరుగుతుంది. దీనికి విరుద్ధంగా, మన ఎరుక ప్రియతమునికి దూరమవుతున్నప్పుడు, అది మనలను కష్టాలకి, బాధలకి గురిచేస్తుంది.



ఉనికి-యోగ్యత కు (బీయింగ్ అండ్ బికమింగ్, అంగ్లంలో) సంబంధించిన అలలు ఒక్కటైపోయి ఒక్క దివ్యత్వంగా మారిపోవడం జరుగుతుంది. దీనికి విరుద్ధంగా, మన ఎరుక ప్రియతమునికి దూరమవుతున్నప్పుడు, అది మనలను కష్టాలకి, బాధలకి గురిచేస్తుంది.

యూదుల సాంప్రదాయంలో ‘పాపం’అంటే ఆరాధించదగ్గదానికి దూరమవడమే పాపం అని ప్రత్యేకమైన నిర్వచనం ఇస్తారు. బాబూజీ కృతఘ్నతే పాపం అంటారు. మనం కృతఘ్నులమైనప్పుడే నిజమైన సంబంధం నుండి పెడత్రోవను పట్టే ధోరణులు బయల్దేరతాయి. కృతఘ్నతతోనే ఈ పెడత్రోవను పట్టడం ప్రారంభమవుతుంది; అందుకే దీన్ని పాపం అన్నారు. అప్పుడు ప్రేమ అసలు ఉండదు, అందుకే ఆ సంబంధం ముగిసిపోతుంది. సంబంధాన్ని పోగొట్టుకొని ఎక్కడికి వెడతాం? “నువ్వు సముద్రాన్ని వదిలి ఎక్కడికి వెళ్తావు?” అని అలను అడిగితే ఏమి చెప్తుంది?

ఈ దృష్టికోణం నుండి చూసినట్లయితే మన ఎరుకను గనుక ప్రాపంచికపరమైన ఆర్జనలతోనూ, శరీరంతోనూ, మనసుతోనూ, బుద్ధితోనూ, అహంతోనూ ముడిపెట్టుకొని చూసుకున్నట్లయితే కేంద్రం నుండి, జీవానికే మూలమైన వస్తువు నుండి, ఆత్మ నుండి మనం ప్రక్కదారి పడుతున్నట్లే. బాబూజీ ఎంతో అద్భుతంగా ఈ జీవుడు, మాయతోనూ, అహంకారంతోనూ ఏ విధంగా ముడిపడి ఉన్నాడో, ఎంతో సరళంగా సాంఖ్య చెప్పిన రీతిలో 23 వృత్తాలుగా ఒక చిత్రం ద్వారా వివరించడం జరిగింది. ఈ చిత్రం చూస్తే మాయకు సంబంధించినవి 5 వృత్తాలుంటాయి, అదే అహంకారానికి సంబంధించినవి 11 ఉంటాయి. అంటే అహంకారమే కేంద్రంవైపుకు




మార్చ్ టు ఫ్రీడం

గాకుండగా వృత్తాల పరిధి వైపుకు మనలను లాక్కెళ్ళేది అని అర్థమవుతుంది. మాయ కంటే కూడా అహంకారం చాలా పెద్ద అవరోధమన్నమాట. అహం ఒక రకమైన భ్రాంతి.

పతంజలి మహర్షి దీన్ని భ్రాంతిదర్శనం అని అంటారు; అంటే పొరపాటుగా భావించడం అని అర్థం. ప్రాపంచిక వస్తువులను ఆర్జించకూడదని కాదు,దీనికి నేనేమీ విరుద్ధం కాదు, కాని మనలను మనం బాహ్యమైన ఐశ్వర్యంతోనూ, వస్తువులతోనూ, ముడిపెట్టుకొని చూసుకోవడం అంతరంగ దారిద్ర్యాన్ని (తుచ్ఛమైన పేదరికాన్ని) సూచిస్తుంది. అటువంటి సంపద కేవలం భ్రాంతిని సృష్టిస్తుంది, లేక అభద్రతను సృష్టిస్తుంది. ఈవిధంగా మనలను మనం వస్తు మోహంతో చూసుకుంటూ జీవించే జీవనం భ్రమలోనే కొనసాగుతూ ఉంటుంది. మనలో గొప్ప-గొప్పవాళ్ళు కూడా ఈ సత్యాన్ని తెలుసుకోలేకపోతున్నారు.

భ్రాంతి యొక్క నీడలోనూ, అజ్ఞానంలోనూ, అంధకారంలోనూ ఎరుక లేకుండా జీవించడం అనేది నరకంలో జీవిస్తున్నట్లే; అదే స్పష్టతతోనూ, నిష్కల్మషంగానూ, ఉత్సాహంతో జీవించే విధానం స్వర్గమవుతుంది. ఇదే భక్తి యొక్క గొప్పదనం, దాని వల్ల కలిగే గొప్ప ప్రయోజనాలూ.ఈ అంధకారంలో జీవించే విధానంతో నిజంగా విసిగి వేసారిన రోజున మనం నిరాశానిస్పృహలతో, “ఇక నుండి నేను అంతర్ముఖంగా జీవించే వీలును కల్పించేటువంటి జీవనశైలిని అవలంబిస్తాను” అని బలంగా మనమే ప్రకటించుకుంటాం.

అప్పుడు మహాసముద్రం ఉపరితలంపై ఉండే తరంగాలు ఆగడం ప్రారంభిస్తాయి. నిత్యజీవితంలో అన్ని రకాల కోరికలనూ నెరవేర్చే క్రమంలో చేసే ప్రయత్నాల్లో కలిగే స్పర్థలు, సంధిగ్ధ స్థితులు ఇవన్నీ కూడా తపస్సుగా మారిపోతాయి. ఆవిధంగా తపస్సుగా మారిపోయినట్లయితే, మనం

భ్రాంతి యొక్క నీడలోనూ, అజ్ఞానంలోనూ,
అంధకారంలోనూ ఎరుక లేకుండా జీవించడం అనేది
నరకంలో జీవిస్తున్నట్లే; అదే స్పష్టతతోనూ,
నిష్కల్మషంగానూ, ఉత్సాహంతో జీవించే విధానం
స్వర్గమవుతుంది. ఇదే భక్తి యొక్క గొప్పదనం, దాని వల్ల
కలిగే గొప్ప ప్రయోజనాలూ.



ఖచ్చితంగా మన విధులు నిర్వర్తించడం దగ్గర నుండి ప్రియతముని కోసం ప్రేమతో విధులు నిర్వర్తించే దిశగా ప్రయాణించినట్లే. అదే ధోరణిని కొనసాగిస్తే అది నిష్కళంకమైన భక్తిగా పరిణతి చెందుతుంది.

భక్తి అంటే ఎరుక అనే వెలుగులో జీవనాన్ని కొనసాగించడం కూడా; జీవితంలో ఎదురయ్యే అన్ని ద్వంద్వాలను పూర్తి ఎరుకతో గుర్తించి మనస్ఫూర్తిగా స్వీకరిస్తూ అనుభవించడం. ధ్యానం అంటే కేవలం మానసిక ప్రక్రియ కాదు; మనసుకు, శరీరానికి అతీతంగా వెళ్ళేలా చేసేది. చాలా మంది ధ్యానించేప్పుడు పలురకాలుగా ధ్యానభంగం జరుగుతూ ఉంటుందని ధ్యానం కుదరడం లేదని తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూంటారు. కాని భక్తితో గనుక ధ్యానిస్తే 'అదృశ్య' వస్తువును కూడా చాలా స్పష్టంగా గ్రహించగలుగుతాం; ఎందుకంటే మనసు గుర్తించడం వల్ల, ఉద్రేకపూర్వకమైన పక్షపాత ధోరణుల నుండి విడుదలైన స్థితిలో ఉంటుంది కాబట్టి. మానసిక దిశ

భక్తి అంటే ఎరుక అనే వెలుగులో జీవనాన్ని కొనసాగించడం కూడా; జీవితంలో ఎదురయ్యే అన్ని ద్వంద్వాలను పూర్తి ఎరుకతో గుర్తించి మనస్ఫూర్తిగా స్వీకరిస్తూ అనుభవించడం. ధ్యానం అంటే కేవలం మానసిక ప్రక్రియ కాదు; మనసుకు, శరీరానికి అతీతంగా వెళ్ళేలా చేసేది. చాలా మంది ధ్యానించేప్పుడు పలురకాలుగా ధ్యానభంగం జరుగుతూ ఉంటుందని ధ్యానం కుదరడం లేదని తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూంటారు. కాని భక్తితో గనుక ధ్యానిస్తే 'అదృశ్య' వస్తువును కూడా చాలా స్పష్టంగా గ్రహించగలుగుతాం; ఎందుకంటే మనసు, గుర్తించడం వల్ల, ఉద్రేకపూర్వకమైన పక్షపాత ధోరణుల నుండి విడుదలైన స్థితిలో ఉంటుంది.

మార్పిడి వల్ల కలిగే ఫలితాలే ఈ ధ్యానభంగాలు కలగడానికి కారణం అవుతున్నాయి. ఈ మానసిక దిశమార్పిడి జరగడానికి కారణం సంస్కారాలు.

నెమ్మదిగా సంస్కారాలను విడుదల చేస్తూ మనసును మచ్చిక చేసుకోవడం అనేది చాలా మంది విషయంలో చాలా మెల్లగా జరిగే ప్రక్రియే. లోపలి వాతావరణానికి అనుకూలంగా సర్దుకోడానికే చాలా సమయం తీసుకుంటాం మనం. ఎందుకంటే సంస్కారాలు పోయి నెమ్మదిగా అంతరంగంలో విశాలమైన చోటు ఏర్పడుతుంది. మనకు బాధను భరించడంలోనే కాదు, ఆనందాన్ని భరించడంలో కూడా ఎన్నో పరిమితులున్నాయని అప్పుడే అర్థమవుతుంది.

మన సాధనకు సంబంధించి గాని, సాధనా పద్ధతిని అందించినవారికి సంబంధించి గాని, ఆనందకరమైన స్థితిని చేరుకోవాలన్నా, విచారస్థితికి చేరుకోవాలన్నా, సహజసిద్ధంగా అక్కడక్కడ కొన్ని చిక్కులుంటాయి. మన కోరికలు నెరవేరినంత కాలం మన విశ్వాసం బాగా పెరుగుతూ ఉంటుంది. ఒకవేళ ఏ కోరిక నెరవేరడంలోనైనా ఆలస్యం జరిగినా లేక బాగా ఆలస్యం

జరిగినా మనం సంస్థపై గాని, పద్ధతిపై గాని, గురువుపై గాని అవిశ్వాసం ప్రారంభమవుతుంది. ఇది నేను ప్రతి నిత్యం చూస్తున్నదే. ఉదాహరణకు ఒక సాధకుడు నాకిలా ఉత్తరం వ్రాశాడు: "దాజీ, చాలా రోజులుగా నా కండిషన్ చాలా బాగుంది. మీ ఆశీస్సుల వల్ల, నా కుమార్తెకు వివాహం జరిగింది. ఇక నాకు ఏ చింతా లేదు. మిగిలిన జీవితం అంతా మీ సేవలో గడపాలని నిర్ణయించుకున్నాను." కొన్ని వారాల తరువాత అదే వ్యక్తి ఫిర్యాదు చేశాడు; నాకు పక్షపాత ధోరణి ఉందని కూడా నిందించాడు. ఇలా నువ్వు అనుకోవడానికి కారణం ఏమిటని అతన్ని ప్రశ్నించినప్పుడు, అతను మొరటుగా ఈ విధంగా సమాధానమిచ్చాడు, "నా భార్య అనారోగ్యంతో ఉన్నప్పుడు మీరు సహాయపడలేదు. ఇప్పుడు ఆమె చనిపోయింది. నేను మీకు హృదయపూర్వకంగా ప్రార్థించాను,అయినా చూడండి ఏమి జరిగిందో. ఇప్పుడు నాకు విశ్వాసం పోయింది. ఇక ధ్యానించలేకపోతున్నాను. బాబూజీ ఉండుంటే బాగుండేది. ఖచ్చితంగా ఆయన నా భార్యను నయం చేసి ఉండేవారు" అన్నాడు.

ఇటువంటి సన్నివేశాలు ప్రతినిత్యం చూస్తూ ఉనప్పుడు మనం నిజంగా నారద భక్తిసూత్రాల్లోని 54 వ సూత్రంలోని వివేకాన్ని గుర్తించగలుగుతాం:

> गुण-रहितं कामना-रहितं प्रतिक्षण-वर्धमानं,
> अविच्छिन्नं सूक्ष्मतरं अनुभव-रूपम् ।
> ( नारदभक्तिसूत्राणि ५४ )
>
> గుణరహితం, కామనారహితం, ప్రతిక్షణ వర్ధమానం,
> అవిచ్ఛిన్నం సూక్ష్మతరం అనుభవ-రూపం.
> (నారదభక్తి సూత్రాణి 54)
>
> భక్తి అనేది గుణరహితమైనది, ఇంద్రియసుఖాలతో సంబంధంలేనిది. భక్తి చాలాసూక్ష్మమైనది, ఎప్పుడూ పెరుగుతూ ఉండేది, అనుభవించగలిగేది.

నిజమైన భక్తి అచంచలమైనది, ప్రతిఫలం ఉన్నా లేకపోయినా కదలనిది. అన్ని రకాలపరిస్థితుల్లోనూ కూడా వృద్ధి చెందుతూనే ఉంటుంది. భార్యాపిల్లల సాంగత్యాన్ని ఆనందించకుండా దూరంగా ఉండమనదు. అటువంటి భక్తులు వాళ్ళను ఇబ్బందులు వెంటాడినా

భక్తితో నిండిపోయిన వ్యక్తి, భగవంతునిపై సంపూర్ణ విశ్వాసం కలిగి,
తన ప్రభువుపై పూర్తి నమ్మకాన్ని ఉంచుతాడు. ఆ విధంగా
విశ్వాసం ఉంచడం అనేది ప్రతిష్ఠను చేకూర్చేదిగానూ,
ఉద్ధరించేదిగానూ ఉంటుంది. భక్తుడి యొక్క విశ్వాసం ఎప్పటికీ
తగ్గనిది, ఎప్పుడూ కొంచెం-కొంచెంగా పెరుగుతూనే ఉంటుంది.

కూడా ఎంతో కృతజ్ఞతతో ప్రసన్నచిత్తంతో స్వీకరిస్తారు. భక్తికి షరతులుండవు. మనసుకు హృదయానికి అతీతమైనది భక్తి. తర్కానికి, అనుభూతులకూ అతీతమైనది భక్తి. జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, పవిత్రమైన చైతన్య స్థితికి చేరుకోవడానికి అత్యధికంగా ఉపయోగపడే ఏకైక సాధనం భక్తి.

ప్రేమ అనేది భక్తుడి విశేషాధికారం. ప్రేమంటే ఇవ్వడం. కరుణ అంటే అంతా ఇవ్వడాన్ని గురించే. మోహం అనేది ఇందుకు విరుద్ధంగా లాక్కోవడం, ఇతరులను స్వప్రయోజనంకోసం వాడుకోవడం. కరుణతోకూడిన హృదయానికి నిరీక్షించడం తెలుసు. అదే మోహపూరితమైన వ్యక్తి ఈ నిరీక్షణను భరించలేడు. కాబట్టి మనం క్షేమంగా ఒక శాశ్వతమైన అద్భుతం ఉందన్న నిర్ధారణకు రావచ్చు, అది కలియుగం కావచ్చు లేక సత్యయుగం కావచ్చు – మోహానికిలొంగిపోయిన వ్యక్తి తనను తానే నమ్మలేడు. కొంచెం-కొంచెంగా ప్రేమించే వ్యక్తి కూడా తనను తాను నమ్మడం గాని, లేక ఇతరులను నమ్మడం గాని సరిగ్గా చెయ్యలేడు. (అంటే ఒక్కోసారి తనను తాను నమ్మలేకపోవడం అలాగే ఒక్కోసారి ఇతరులను నమ్మలేకపోవడం అని కూడా అర్థం). భక్తితో నిండిపోయిన వ్యక్తి,



మనం చేసే సాధనలన్నీ కూడా మన హృదయాలను
పూజ్యభావంతోనూ, అంకితభావంతోనూ, శరణాగతితోనూ
నిండిపోయే విధంగా తయారుచేసుకోవడం కోసమే. ఈ విధంగా
సంసిద్ధమైన శూన్య హృదయమే ఆ పరతత్త్వాన్ని ఆకర్షిస్తుంది.
చిట్టచివరి ఘట్టం, ముగింపు జరిగేది కేవలం ఆ దైవానుగ్రహం
వల్లనే, ఆయన కరుణ వల్ల మాత్రమే. మనం సంసిద్ధత మనం
తయారుగా ఉన్నందుకు కాదు.

భగవంతునిపై సంపూర్ణ విశ్వాసం కలిగి, తన ప్రభువుపై పూర్తి నమ్మకాన్ని ఉంచుతాడు. ఆ విధంగా విశ్వాసం ఉంచడం అనేది ప్రతిష్ఠను చేకూర్చేదిగానూ, ఉద్ధరించేదిగానూ ఉంటుంది. భక్తుడి యొక్క విశ్వాసం ఎప్పటికీ తగ్గనిది, ఎప్పుడూ కొంచెం-కొంచెంగా పెరుగుతూనే ఉంటుంది.

1981లో బాబూజీ ఒకసారి అహమ్మదాబాదులో ఒక సరళమైన సందేశం ఇవ్వడం జరిగింది. ఆయన అప్పుడు శ్రీ కుశాల్భాయి పటేల్ తో దక్షిణాఫ్రికా ప్రయాణంలో ఉన్నారు; మాతో కేవలం రెండు రాత్రులే ఉన్నారు. ఈ సరళ సందేశం ఇంకా నా చెవుల్లో మార్మోగుతూనే ఉంది:

राहें तलब में ऐसे बेख़बर हो गए,
मंज़िल पे आके मंज़िल को ढूंढते हैं।

రాహే(తలబ్ మే( ఐసే బేఖబర్ హో గయే,
మంజిల్ పే ఆకే మంజిల్ కో ఢూంఢ్ తే హైం.

తమ అన్వేషణలో ఎంత దిగ్భ్రమ చెందారంటే వాళ్ళు గమ్యాన్ని చేరుకున్న తరువాత కూడా
ఇంకా ఆ గమ్యం కోసం వెతుకుతూనే ఉన్నారు!

నేను ఈ పదాలు విని విపరీతంగా పరవశించిపోయాను. గమ్యాన్ని చేరుకున్నామన్న నమ్మకాన్ని కలిగించింది! భక్తుడికి వాస్తవానికి మార్గమే గమ్యంగా మారిపోవచ్చు; ఇది ఖచ్చితంగా ఆయన కృప, ఆయన అనుగ్రహం మాత్రమే. లేకపోతే మనవైపు నుండి అస్సలు మనం చేసిందేమీ లేదు.

మరి గురువు, భగవంతుడు వీళ్ళ సంగతేమిటి? భగవంతుడు ఏదైనా కోరినట్లయితే ఆయన కూడా యాచకుడే అవుతాడు. ఆయనను మన స్థాయికి దిగజార్చలేము. ద్వంద్వాలకతీతంగా ఎదిగి, జీవన్ముక్తి స్థితికి చేరుకుని, ఆపరతత్త్వంలో కూడా సాయుజ్యం పొందిన గురువు తన శిష్యులు తనను ఆరాధించాలని కోరుకుంటాడా? స్వీయ-ప్రాముఖ్యతను నెరవేర్చుకోవడం కోసం గాని, ప్రసిద్ధుడవ్వాలని గాని, జనంలో ప్రచారం కోసం గాని దేనికీ ప్రాకులాడడు గురువు. సరైన గురువుకు ఉండవలసిన ఈ లక్షణాలను మనసులో ఉంచుకోవడం వల్ల మనం గురువును ఎంపిక చేసుకునేటప్పుడు బుట్టలో పడకుండా ఉంటాం. మన దృష్టిని ఆకర్షించగలిగినవాడు, మన పూజను, ప్రేమను అందుకోగలిగినటువంటి సమర్థుడైన గురువు తటస్థమైనప్పుడు, భక్తులుగా మనం ఎలా ప్రతిస్పందించాలో నేర్చుకోవాలి.

మనం మన కృషి వల్ల సాధించినవన్నీ కూడా భగవంతుడు ప్రసాదించిన కానుకలతో పోల్చినట్లయితే ఎప్పుడూ పేలవంగానే అనిపిస్తాయి. మన తపస్సులు, ఎన్నో సంవత్సరాలుగా మనం చేసే సాధన అయిప్పటికీ కూడా ఆ పరమాత్మను మన హృదయాల్లోకి సంపూర్ణంగా దిగిరావాలని కోరడానికి లేదు. మనం చేసే సాధనలన్నీ కూడా మన హృదయాలను పూజ్యభావంతోనూ, అంకితభావంతోనూ, శరణాగతితోనూ నిండిపోయే విధంగా తయారుచేసుకోవడం కోసమే. ఈ విధంగా సంసిద్ధమైన శూన్య హృదయమే ఆ పరతత్త్వాన్ని ఆకర్షిస్తుంది. చిట్టచివరి ఘట్టం, ముగింపు జరిగేది కేవలం ఆ దైవానుగ్రహం వల్లనే, ఆయన కరుణ వల్ల మాత్రమే. మనం సంసిద్ధత మనం తయారుగా ఉన్నందుకు కాదు. ఇక్కడే మనం భగవద్గీతలోని రెండవ అధ్యాయంలోని 47 వ ప్రసిద్ధ శ్లోకంలోని వివేకాన్ని గుర్తించగలిగేది :

कर्मण्येवाधिकारस्ते मा फलेषु कदाचन ।
मा कर्मफलहेतुर्भुर्मा ते संगोऽस्त्वकर्मणि ॥

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన,
మా కర్మఫలహేతుర్భూఃమాతే( సంగోస్త్వకర్మణి.

మీరు చేస్తున్న పనులకు మీరే కారణమని ఎప్పుడూ భావించుకోకండి; అలాగే మీ ధర్మాన్ని మీరు  నిర్వర్తించకపోవడం పట్ల కూడా ఎప్పుడూ మమకారం కలిగి ఉండకండి.

హృద్యపూర్వక ప్రార్థనలతో,

కమలేష్

4 జూలై 2021
కాన్హా శాంతి వనం

*94 వ జయంతి*

పూజ్యశ్రీ చారీజీ మహారాజ్

24 జూలై 2021

heartfulness
advancing in love